This Model Question Paper contains 7 pages. **03T**

# TELUGU, Paper - I

**(First Language)**

**(Composite Course)**

**సమయం : 3 గం॥ 15 ని॥** **గరిష్ఠ మార్కులు : 70**

**విద్యార్థులకు సూచనలు :**

1) విద్యార్థులు అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

2) ప్రశ్న పత్రాన్ని చదువుకోవడానికి 15 ని॥లు సమయం; సమాధానాలు వ్రాయడానికి 3 గం॥ సమయం ఇవ్వబడినది.

3) భాషాంశాలకు సంబంధించిన అతిలఘు సమాధాన ప్రశ్నలకు, బహుళైచ్ఛిక ప్రశ్నలకు సంబంధించిన జవాబులను, సొంత వాక్యాలను ప్రధాన సమాధాన పత్రంలోనే (Main Answer Book) వ్రాయాలి. ప్రశ్న పత్రంలో జవాబులు వ్రాసి, ప్రధాన సమాధాన పత్రంతో జతచేసి ఇవ్వకూడదు.

4) భాషాంశాలకు సంబంధించిన జవాబులను ఒకేచోట, వరుసక్రమంలో వ్రాయాలి.

5) సమాధానాలు స్పష్టంగాను, సరళ వ్యావహారిక భాషలోను ఉండేటట్లుగా వ్రాయాలి.

---

**విభాగము – I**

**I. భాషాంశాలు : పదజాలం – వ్యాకరణం (12 మార్కులు)**

**1) ఈ క్రింది అతిలఘు సమాధాన ప్రశ్నలకు గీతగీసిన పదాలకు అడిగిన విధంగా ఒకపదంలో జవాబులు వ్రాయండి.** **8 × 1 = 8**

అ) <u>పసిడి</u> ఆభరణములు విలువగలవి.

(గీతగీసిన పదానికి అర్థం వ్రాయండి.)

ఆ) పతిని సేవించుటయే వ్రతముగా కలది.

(అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని వ్రాయండి.)

ఇ) <u>మహిళ</u> అందిరికి పూజ్యురాలు.

(గీతగీసిన పదానికి రెండు పర్యాయ పదాలు వ్రాయండి.)

ఈ) కాలం చాలా విలువైనది.

(గీతగీసిన పదానికి రెండు నానార్థపదాలు వ్రాయండి.)

ఉ) విద్యార్థులు యాత్రచేశారు.

(గీతగీసిన పదానికి వికృతి పదం వ్రాయండి.)

ఊ) పూరీక్షేత్రం అత్యంత పవిత్రమైనది. ఇక్కడికి దేశం నలుదిక్కుల నుండి భక్తులు వస్తారు. ఇక్కడి జగన్నాథుడు అందరికి శుభాన్ని కల్గిస్తాడు. ఇక్కడ జరిగే రథోత్సవం కనుల పండుగను కలుగజేస్తుంది. ఈ వాక్యాల్లోని అనునాసిక సంధి పదాన్ని గుర్తించి వ్రాయండి.

ఋ) మానవులు యథాశక్తి గా దానం చేయాలి.

(గీతగీసిన పదానికి సమాసం పేరును వ్రాయండి.)

ౠ) బాగా చదివితే మంచి మార్కులు వస్తాయి.

(ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యము?)

2) **క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరియైన జవాబు గుర్తించి, సరియైన సమాధానమును సూచించే పదాన్ని వ్రాయండి.** **2 × 1 = 2**

అ) **రాజు కువలయానందకరుడు :- ఇందులోని అలంకారాన్ని గుర్తించి రాయండి.**

A) శ్లేషాలంకారము

B) ఉపమాలంకారము

C) యమకాలంకారము

ఆ) నీ కంటెన్ – ఇది ఏ గణమో గుర్తించి వ్రాయండి.

A) 'మ' గణము

B) 'జ' గణము

C) 'త' గణము

3. క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతములైన సొంత వాక్యాలను వ్రాయండి. **2 × 1 = 2**

అ) సాన్నిధ్యం

ఆ) ఆశీర్వాదం

**II. అవగాహన – ప్రతిస్పందన : (20 మార్కులు)**

**4. క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం వ్రాయండి. 1 × 5 = 5**

శివరాజంతట మేల్మునుంగుఁదెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁబోలు నా యవనకాంతా రత్నమున్ భక్తి గౌ
రవముల్ వాటిఁగఁ జూచి పల్కె వనితా రత్నంబు లీ భవ్యహైం
దవ భూజంగము పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ!

**(లేదా)**

సురుచిరతారకా కుసుమశోభి నభోంగణభూమిఁగాలము
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోపుఁబెం
దెరయ నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్.

**5. క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు వాక్యరూపంలో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

మాటకు ప్రాణము సత్యము

కోటకు ప్రాణంబు సుభటకోటి ధరిత్రిన్

బోటికి ప్రాణము మానము

చీటికి ప్రాణంబు వ్రాలు సిద్ధము సుమతీ!

**ప్రశ్నలు:**

అ) మాటకు ప్రాణము ఏది?

ఆ) సుభటకోటి ధరిత్రి దేనికి ప్రాణము?

ఇ) బోటికి ప్రాణము ఏది?

ఈ) సంతకము దేనికి ప్రాణము?

ఉ) ఈ పద్యం ఏ శతకం లోనిది?

**6. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు వాక్యరూపంలో జవాబులు వ్రాయండి.** **5 × 1 = 5**

తెలుగు సాహిత్యం అత్యంత పురాతనమైనది. వేయి సంవత్సరాలకుపైగా ఘనచరిత్ర మన సాహిత్య సంపదకు ఉంది. ఎందరో రాజులు తెలుగు సాహిత్యాన్ని పోషించారు. శ్రీకృష్ణ దేవరాయలు తెలుగు సాహిత్యానికి చేసిన సేవ అమూల్యమైనది. రాయల కాలంలో తెలుగు సాహిత్యం సుసంపన్నమైంది. రాయలకాలం తెలుగు సాహిత్యానికి స్వర్ణ యుగం. రాయలు ''ఆంధ్ర భోజుడు'' అని కీర్తింపబడినాడు. శ్రీకృష్ణదేవరాయలు రచించిన ''ఆముక్త మాల్యద'' అనే ప్రబంధం అత్యుత్తమ ప్రబంధంగా కీర్తింపబడింది. రాయలు అష్టదిగ్గజకవులను పోషించాడు.

అష్టదిగ్గజకవులలో అల్లసానిపెద్దన ప్రసిద్ధుడు. పెద్దనకు 'ఆంధ్రకవితా పితామహుడు' అనే బిరుదు

ఉంది. తెనాలి రామకృష్ణుడు వికటకవిగా ప్రసిద్ధిచెందాడు. తెనాలి రామకృష్ణుడు 'పాండురంగ మాహాత్మ్యం' అనే ప్రబంధాన్ని రచించాడు. ధూర్జటి రాయల ఆస్థానంలో ఉండికూడా రాజనింద చేశాడు. రాయలు ''దేశభాషలందు తెలుగు లెస్స'' అని తెలుగును కీర్తించాడు.

**ప్రశ్నలు:**

అ) శ్రీకృష్ణ దేవరాయలు రచించిన ప్రబంధం పేరు ఏమిటి?

ఆ) ఎవరి కాలంలో తెలుగు సాహిత్యం సుసంపన్నమైంది?

ఇ) పెద్దనకు గల బిరుదు ఏమిటి?

ఈ) పాండురంగ మాహాత్మ్యం అనే ప్రబంధాన్ని వ్రాసిన కవి ఎవరు?

ఉ) రాయల ఆస్థానంలో ఉండికూడా రాజనింద చేసిన కవి ఎవరు?

7. **క్రింది రామాయణంలోని వాక్యాలను చదవండి. కథానుగుణంగా వాక్యాలు ఏ కాండకు సంబంధినవో గుర్తించి, ఆయా కాండల పేర్లు వ్రాయండి.** **5 × 1 = 5**

అ) విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు బల, అతిబల అనే మంత్రాలను ఉపదేశించాడు.

ఆ) శ్రీరాముడు యుద్ధ రంగంలో బ్రహ్మాస్త్రంతో రావణుని సంహరించాడు.

ఇ) లంకను కాల్చిన హనుమంతుడు సముద్రంలో తోకను చల్లార్చుకున్నాడు.

ఈ) భరతుడు రాముని పాదుకలను తీసుకొని నందిగ్రామం చేరాడు.

ఉ) మారీచుడు బంగారు జింకగా మారి శ్రీరాముని ఆశ్రమప్రాంతంలో తిరుగుతున్నాడు.

## III. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (38 మార్కులు)

**అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యములు మించకుండా లఘు సమాధానాలు వ్రాయండి. $9 \times 2 = 18$**

**8)** 'వెన్నెల' పాఠ్యభాగ రచయిత ఎజ్జిన గురించి వివరించండి.

**9)** 'శతకమధురిమ' పాఠ్యభాగ ప్రక్రియ అయిన 'శతకం' అనే ప్రక్రియను గురించి వ్రాయండి.

**10)** 'జానపదుని జాబు' పాఠ్యభాగ రచయిత బోయి భీమన్న గారిని గురించి వ్రాయండి.

**11)** 'మా ప్రయత్నం' పాఠ్యభాగ ప్రక్రియ అయిన 'పీఠిక' అనే ప్రక్రియను వివరించండి.

**12)** 'పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయి' – దీనిని వివరించండి.

**13)** చిత్రగ్రీవం గురించి మీకు ఆశ్చర్యం కలిగించిన విషయాలను వ్రాయండి.

**14)** రావణుని పాత్ర స్వభావాన్ని గురించి వ్రాయండి.

**15)** 'అన్నా! ఈ దైన్యాన్ని వదులు. అదే మనకు మేలు చేస్తుంది' అని పలికిన లక్ష్మణుని మాటలను బట్టి మీరు ఏమి గ్రహించారు.'

**16)** అంగద రాయబార వృత్తాంతాన్ని వివరించండి.

**ఆ) ఈ క్రింది ప్రశ్నలకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానాలు వ్రాయండి. $4 \times 5 = 20$**

**17)** కోపం అనర్థదాయకమని వివరించి, దానిని భిక్షపాఠ్యభాగం ఆధారంగా సమర్థించండి.

**(లేదా)**

'శతకమధురిమ' పాఠ్యభాగం ఆధారంగా సజ్జనుని లక్షణాలను వ్రాయండి.

18) శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య ఉన్న సామ్యాలను రాయండి.

(లేదా)

'గోరంతదీపాలు' పాఠం ఆధారంగా వృద్ధుని పాత్ర స్వభావాన్ని, అతని గొప్పదనాన్ని సొంతమాటల్లో వ్రాయండి.

19) వాల్మీకి మహర్షి శ్రీమద్రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన విధానాన్ని వివరించండి.

(లేదా)

శ్రీరామచంద్రుని గుణగణాలను సొంతమాటల్లో వ్రాయండి.

20) మీ పాఠశాలకు ముఖ్యఅతిథులుగా వచ్చిన శతక కవులను ఇంటర్వ్యూ చేయడానికి అవసరమైన ప్రశ్నావళిని రూపొందించండి.

(లేదా)

మీరు దర్శించిన పల్లెటూరి గొప్పదనాన్ని, అక్కడి ప్రజలమధ్యగల సంబంధాలను, ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

## ప్రశ్న పత్ర విశ్లేషణ పట్టిక - ప్రథమ భాష - కాంపోజిట్ తెలుగు

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | ప్రశ్నల రకం | మార్కులు | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|---|
| I. | భాషాంశాలు | 1. ఏకపద జవాబులు | 8 (అ-ఋ) | ❖ అర్థము, వ్యుత్పత్త్యర్థము, పర్యాయపదాలు, నానార్థాలు, ప్రకృతి-వికృతులు, సంధి, సమాసము, ఏ రకమైన సంశ్లిష్టమైన వాక్యము గుర్తించుట. |
| | | 2. బహుళైచ్ఛిక ప్రశ్నలు | 2 (అ - ఆ) | ❖ అలంకారము (ఉదాహరణమునకు అలంకారమును గుర్తించుట), గణమును గుర్తించుట. |
| | | 3. వాక్యరూప ప్రశ్నలు | 2 (అ - ఆ) | ❖ సొంత వాక్యములు వ్రాయుట. |
| II. | అవగాహన - ప్రతిస్పందన | 4. పద్యపూరణ - భావం (లేదా) ప్రతిపదార్థం | 5 | ❖ * నక్షత్రం గుర్తుగల పద్యాలను అడగాలి. |
| | | 5. అపరిచిత పద్యం | 5 | ❖ సుమతీ, వేమన, కుమార, తెలుగు మొదలైన శతక పద్యాల నుండి చిన్న పద్యం ఇవ్వాలి. |
| | | 6. అపరిచిత గద్యం | 5 | ❖ సరళ వ్యవహారిక భాషలో ఇవ్వాలి. |
| | | 7. రామాయణం నుండి 5 వాక్యాలు ఇచ్చి కాండల పేర్లు గుర్తించి రాయడం. | 5 | ❖ ఉపవాచకం నుండి 6 కాండల నుండి 5 వాక్యాలు ఇవ్వాలి. |
| III. | వ్యక్తీకరణ (సృజనాత్మకత) | ❖ లఘు ప్రశ్నలు | 9×2=18 | **లఘు ప్రశ్నలు**<br>8. పద్య భాగం నుండి కవి పరిచయం<br>9. పద్యభాగ ప్రక్రియ<br>10. గద్య భాగం నుండి కవి పరిచయం<br>11. గద్యభాగ ప్రక్రియ<br>12, 13 గద్య భాగం నుండి లఘు ప్రశ్నలు 2.<br>14-16 ఉపవాచకం నుండి పాత్ర స్వభావాలు 3. |
| | | ❖ వ్యాసరూప ప్రశ్నలు | 4×5=20 | **(17-20)** పద్యం, గద్యం, రామాయణం (ఉపవాచకం), సృజనాత్మక అంశాల నుండి రెండేసి ప్రశ్నలను అడగాలి. వాటిలో **ఒక** దానికి జవాబు రాయాలి. |

# ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక

## కాంపోజిట్ - తెలుగు

(గరిష్ఠ మార్కులు : 70) (సమయం : 3.15 ని॥లు)

### I. భాషాంశాలు (12 మార్కులు)

**1) అతి లఘు ప్రశ్నలు (ఒక్క పదంలో జవాబులు) (అ - ౠ వరకు) 8 × 1 = 8**

అ) పదము-అర్థము

ఆ) వ్యుత్పత్త్యర్థాలు

ఇ) పర్యాయపదాలు

ఈ) నానార్థాలు

ఉ) ప్రకృతి - వికృతులు

ఊ) సంధి పదం - (విడదీయుట, కలుపుట, సంధి పేరు)

ఋ) సమాస పదం - (విగ్రహవాక్యం, సమాసం పేరు, సమాస పదం)

ౠ) ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం (శత్రర్థక, క్త్వార్థ, చేదర్థక వాక్యాల నుండి ఒకదానిని అడగాలి)

**2) బహుళైచ్ఛిక ప్రశ్నలు (అ - ఆ) 2 × 1 = 2**

అ) ఉదాహరణ - అలంకారాన్ని గుర్తించండి.

ఆ) పదము - గణమును గుర్తించుట.

**3) ఒక వాక్యంలో జవాబులు రాయడం. (అ - ఆ) 2 × 1 = 2**

**సొంత వాక్యాలు**

సూచన - అ మరియు ఆ ప్రశ్నలు సొంత వాక్య ప్రయోగాలకు సంబంధించినవి.

ఇచ్చిన పదాన్ని ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు రాయాలి.

### II. అవగాహన - ప్రతిస్పందన (20 మార్కులు)

**4) ప్రతిపదార్థములు / పద్య పూరణ - భావం 1 × 5 = 5**

- ❖ పద్యభాగ పాఠ్యాంశాల నుండి '*' గుర్తు గల పద్యములలో రెండు పద్యాలు ఇవ్వాలి. వాటి నుండి ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయాలి. (లేదా)
- ❖ పద్యభాగ పాఠ్యాంశాల నుండి '*' గుర్తు గల పద్యములలో రెండు పద్యాలు ఇవ్వాలి. వాటికి మొదలు, చివర ఇవ్వాలి. వాటిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయాలి.

**5) అపరిచిత పద్యం - ప్రశ్నలు - జవాబులు 5 × 1 = 5**

- ❖ సుమతీ, వేమన, కుమార, తెలుగుబాల మొదలైన శతక పద్యాల నుండి ఒక చిన్న పద్యాన్ని ఇవ్వాలి. ఆ పద్యం ఆధారంగా 5 ప్రశ్నలు ఇవ్వాలి. వాటికి జవాబులను వాక్యంలో రాయాలి.

**6) అపరిచిత గద్యం - ప్రశ్నలు - జవాబులు 5 × 1 = 5**

- ❖ ఒక అపరిచిత గద్యాంశాన్ని సరళ వ్యవహారిక భాషలో ఇవ్వాలి. వాని నుండి 5 ప్రశ్నలు ఇవ్వాలి. వాటికి జవాబులు వాక్యంలో ఇవ్వాలి.

**7) ఉపవాచకం - వాక్యములకు కాండల పేర్లు గుర్తించడం 5 × 1 = 5**

- ❖ ఉపవాచకంలోని ఆరు కాండల నుండి 5 వాక్యాలను ఇవ్వాలి. వాటిని చదివి ఆ వాక్యాలు ఏ కాండకు చెందినవో గుర్తించి, ఆయా కాండల పేర్లు రాయాలి.

**III. వ్యక్తీకరణ - సృజనాత్మకత** **(38 మార్కులు)**

❖ **లఘు సమాధాన ప్రశ్నలు. (8 నుండి 16 వరకు ప్రశ్నలు)** **9 × 2 = 18**

**సూచన : లఘు సమాధాన ప్రశ్నలకు 4 వాక్యములకు మించకుండా సమాధానములు వ్రాయాలి.**

ప్రశ్న సంఖ్య

**8వ ప్రశ్న :** పద్యభాగ పాఠ్యాంశాల నుండి ఒక కవిపరిచయం ఇవ్వాలి.

**9వ ప్రశ్న :** పద్యభాగ పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రక్రియలలో ఒకదాని గురించి ఇవ్వాలి.

**10వ ప్రశ్న :** గద్యభాగ పాఠ్యాంశాల నుండి ఒక కవి పరిచయం ఇవ్వాలి.

**11వ ప్రశ్న :** గద్యభాగ పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రక్రియలలో ఒకదాని గురించి ఇవ్వాలి.

**12/13వ ప్రశ్నలు :** గద్యభాగ పాఠ్యాంశాలలో వ్యక్తీకరణ సామర్థ్యం నుండి **'రెండు'** లఘు సమాధాన ప్రశ్నలను అడగాలి.

**14 - 16 ప్రశ్నలు :** ఉపవాచకం నుండి ఈ క్రింది **'మూడు'** లఘు ప్రశ్నలు అడగాలి. అవి :
1) పాత్ర స్వభావం 2) సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు 3) విషయాత్మక ప్రశ్న

❖ **వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. (17 నుండి 20 వరకు ప్రశ్నలు)** **4 × 5 = 20**

**సూచన : వ్యాసరూప ప్రశ్నలు 10 వాక్యములు మించకుండా జవాబును వ్రాయాలి.**

**17వ ప్రశ్న :** పద్యభాగ పాఠ్యాంశాల నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు అడగాలి. వాటిలో **ఒక** దానికి సమాధానం రాయాలి.

**18వ ప్రశ్న :** గద్యభాగ పాఠ్యాంశాల నుండి రెండు ప్రశ్నలు ఇవ్వాలి. వాటిలో **ఒక** దానికి వ్యాసరూప సమాధానం రాయాలి.

**19వ ప్రశ్న :** ఉపవాచకం నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వాలి. వాటిలో **ఒక** దానికి జవాబు రాయాలి.

**20వ ప్రశ్న :** పద్య, గద్య పాఠ్యాంశముల నుండి **రెండు** సృజనాత్మక ప్రశ్నను ఇవ్వాలి. వాటిలో ఒక దానికి జవాబు రాయాలి.

**సూచన :** సామాజిక అంశాలను దృష్టిలో ఉంచుకుని **ఒక** సృజనాత్మక ప్రశ్నను అడగాలి.
**ఉదా :** 1) లేఖ, 2) కరపత్రము 3) ఇంటర్వ్యూ 4) నినాదాలు

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 20 | 28% |
| 2. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 38 | 54% |
| 3. | భాషాంశాలు | 12 | 17% |
| | **మొత్తం** | **70** | **100%** |

## విషయరూప భారత్వ పట్టిక

| క్ర.సం. | ప్రశ్నల రకము | ప్రశ్నల సంఖ్య | కేటాయించిన మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప | 5 | 25 | 36% |
| 2. | లఘు సమాధాన | 9 | 18 | 25% |
| 3. | అతి లఘు | 15 | 15 | 21% |
| 4. | లక్ష్యాత్మక | 12 | 12 | 17% |
| | **మొత్తం** | **41** | **70** | **100%** |

## విషయ భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | పద్యం | 19 | 27% |
| 2. | గద్యం | 23 | 32% |
| 3. | ఉపవాచకం | 16 | 22% |
| 4. | భాషాంశాలు | 12 | 17% |
| | **మొత్తం** | **70** | **100%** |

## ప్రశ్నల కఠిన స్థాయి విశ్లేషణ భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | సులభం | 20 | 36% |
| 2. | సాధారణం | 35 | 42% |
| 3. | కఠినం | 15 | 22% |
| | **మొత్తం** | **70** | **100%** |

## 10వ తరగతి - కాంపోజిట్ తెలుగు - బ్లూప్రింట్

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత | | | భాషాంశాలు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పాఠ్యాంశాలు | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య |
| 1. | పద్యం | 1(5) | - | 5(1) | - | 1(5) | 2(2) | - | - | - | - | 2(5) | 2(2) | 5(1) | - |
| 2. | గద్యం | - | - | 5(1) | - | 2(10) | 4(2) | - | - | - | - | 2(10) | 4(2) | 5(1) | - |
| 3. | ఉపవాచకం | - | - | 5(1) | - | 1(5) | 3(2) | - | - | - | - | 1(5) | 3(2) | 5(1) | - |
| 4. | భాషాంశాలు | - | - | - | - | - | - | - | - | - | 12(1) | - | - | - | 12(1) |
| | **మొత్తం** | **5** | **-** | **15** | **-** | **20** | **18** | **-** | **-** | **-** | **12** | **25** | **18** | **15** | **12** |
| | | **20** | | | | **38** | | | **12** | | | **70** | | | |